అడల్ట్స్ ఓన్లీ కథ A

# కోర్కెల శిల్పం

''ప్రశాంత్..!''

''ఏమిటి?''

''నా భార్య...''

''ఏమయిందామెకు?''

''అది కాదు. అహ..ఎలా చెప్పాలో తెలియడం లేదు..''

ఆశ్చర్యంగా చూశాడు ప్రశాంత్ ''శ్రీధర్!''

''నువ్వు నవ్వుతావేమో అని..నా సమస్య నిజంగా నవ్వు తెప్పించేదే పైవాళ్లకి. నా బతుకే నగుబాటయిపోతూంది..''

''శ్రీధర్! నీకేవున్నా పిచ్చెక్కిందా హఠాత్తుగా? చూడూ. నేను డాక్టర్ని మాత్రమే కాదు నీ స్నేహితుణ్నీను. నా దగ్గర సంకోచమూ, సిగ్గూ దేనికి? పోనీ నేను వాగ్దానం చేస్తున్నాను. నీ సమస్య ఎలాంటిదయినా నేను నవ్వను. సరేనా? బాధ్యత తెలిసిన డాక్టరు పేషెంట్ బాధలకి కాని- మంచి స్నేహితుడు స్నేహితుడి సమస్యలకి కాని నవ్వరు. చేతనయిన సహాయం చేస్తారంతే..''

''ఊ..చెప్పు''

''పడకగదిలోకి అడుగుపెట్టాలంటే నాకు దడగా వుంటోంది-''

''ఎందుకనీ? నీ శ్రీమతి గయ్యాళేమీ కాదే!''

''ఆ విషయంలో కాదు. పడకటింటి శృంగారం మొదలైన కొద్దిసేపటికే ఆమెలో వింతైన మార్పు వస్తోంది. ఆమె చేతులు ఉక్కు చేతుల్లామారి నన్ను బిగించి వేస్తోంది. నా ఎముకలు విరిగిపోతాయేమో నన్నంత బలంగా నన్ను నలిపేస్తోంది. నా పై పడి నన్ను ఊపిరాడనీకుండా చేస్తూ..నన్ను తట్టుకోలేని బాధకు గురిచేస్తోంది.''


''కొంతమందికి ఉద్రేకం ఎక్కువగా వుంటుంది''

''ఉద్రేకమంటే అది- మామూలు స్థాయిలో కాదు ప్రశాంత్. మగవాడూ, మనిషైనవాడూ తట్టుకోలేనంత. ఆమె మరీ పశుబలంతో నన్ను నలిపేస్తోంది. నిజం చెప్పాలంటే ఆమె కౌగిలి నాకు ఉక్కు బంధమే అయిపోతుంది. ఇంకా- నా ఫ్రెండ్సు నా కోసం ఇంటికి వచ్చి మాట్లాడుతుండగా- ఆమె వచ్చి నా పక్కన కూర్చుంటుంది. ఆమె కళ్లలో ఆ కోరిక కనిపిస్తూ వుంటుంది. ఆమె కోరికకు వేళాపాళా వుండటం లేదు. సమయమూ, సందర్భమూ కూడా గమనించదు. నన్ను వేళగాని వేళల్లో ప్రేరేపిస్తూంటుంది. వద్దంటే వినదు. ఆమె కామినిలా నాపై పడి నన్ను బలంగా పట్టుకుని ఊపేస్తుంది. తుపాన్‌లా చెలరేగిపోతుంది. అసభ్యమయిన మాటలు.. చేతలూ.. ఎక్కడ పడితే అక్కడగాట్లు పడేలా.. రక్తాలు చిమ్మేలా..నన్ను కొరుకుతుంది. ఆ గాయాలు చూసి ఎవరైనా ఏం జరిగిందంటే ఏం చెప్పాలా అని సిగ్గుపడవలసి వస్తుంది నాకు'' అతడి కంఠం రుద్ధమైంది.

ఆశ్చర్యపోయాడు డాక్టర్ ప్రశాంత్ అది విని.

''వింతగానే ఉంది శ్రీధర్ నీ సమస్య. నా దగ్గరకు వచ్చే భర్తల సమస్యలకు విరుద్ధంగా, భిన్నంగా వుంది. సాధారణంగా స్త్రీలు జడత్వంతో పడకగదిలో భర్తలకు సహకరించకుండా స్తబ్దులై వుంటారు. అట్టి వంటివారికి కౌన్సిలింగ్ చేసి వారికి సాధారణ స్త్రీలకు మల్లే సహజమైన శృంగార పరమైన కోరికలు కలిగేలా వైద్యం చెయ్యమని కోరుతుంటారు వారి భర్తలు. కానీ నీ సమస్య దీనికి విరుద్ధంగా వుంది. మొదటినుంచీ హారతి ఇలాగే వుండేదా? మరి ఇన్నాళ్లూ చెప్పావు కాదేం?''

''చిత్రమేమిటంటే పెళ్లయిన కొత్తలో ఆమెలో సాధారణ స్త్రీకుండవలసిన సహజమైన కోరికలూ ఉండేవి కావు. జడత్వంతో- నాకు సహకరించేది కాదు. నన్ను సుఖపెట్టేది కాదు. అప్పుడలాగా.. యిప్పుడి



జి. రంగబాబు

లాగా..రెండువిధాలా ప్రాణ సంకటంగానే తయారయింది హారతి నాకు. పెనం మీంచి పొయ్యిలో పడ్డట్టయింది నా పరిస్థితి. ఒక విధంగా మునుపే నయమేమో.''

''అయితే ఇలా ప్రవర్తించడం ఎప్పటినుంచీ?''

''అది చెప్పాలంటే కొద్దిరోజులు వెనుకకి వెళ్లాలి..'' అంటూ ఫ్లాష్‌బాక్ చెప్పసాగాడు.

''ఆరోజు..మా మొదటిరాత్రి.

గదిలోకి ఆమె భయం భయంగానే అడుగు పెట్టింది. సహజమే అని భావించాను. కొత్త వ్యక్తి, కొత్త ప్రదేశం...స్త్రీలకు అలా అనిపించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. ఆమె భయాన్ని పోగొట్టాలని..ఆమెకు చేరువగా వెళ్లి భుజాల చుట్టూ చేయి వేసి నెమ్మదిగా నడిపించుకుంటూ మంచంపై కూర్చోబెట్టి నేనూ ఆమె పక్కనే కూర్చున్నాను. ఆమెకు దగ్గరగా..సరాసరి ఆమెను ఒత్తుకుంటూ. ఆమెను నాకభిముఖంగా తిప్పుకోవాలని నేను ప్రయత్నించాను. కానీ ఆమె నా రెండు చేతులనూ తప్పించి-దూరంగా జరిగింది.

''భయమా?'' అడిగాను.

ఏం మాట్లాడలేదు.

''సిగ్గా...?'' ఆమెలో ఏ భావమూ లేదు.

''ఇది మన మొదటి రాత్రి. మళ్లీ మళ్లీ రాని మధురమైన రాత్రి. మనం భార్యాభర్తలం...ఈ క్షణం నుండీ..ఇటువంటి అందమైన రేయిని వృధా చెయ్యడం ఏం బావుంటుంది?'' ఆమెకు నవ్వు తెప్పడానికి ప్రయత్నించాను. అయినా ఆమెలో ఏ స్పందనా లేదు. తెల్లవారిపోయింది.

ఆ రోజునుండీ ఆమెకు రోజూ చెప్పసాగాను. భార్యాభర్తలంటే ఎలా వుంటే పడకగది శృంగారం అంటే ఏమిటో దాని ప్రాముఖ్యత ఏమిటో..అన్నీనూ. పుస్తకాలు తీసుకొచ్చి చదివించేవాణ్ని. సినిమాలు చూపించేవాడిని. ముఖ్యంగా శృంగార పరమైనవి. అప్పటి నుండీ ఆమెకిష్టం లేకున్నా నాకోసం నాకు సహకరించేది. నేనేం చేసినా 'వద్దు' అనేది కాదు. కాకుంటే ఆమె ఇన్‌వాల్వ్‌మెంట్ పూర్తిగా సున్న. అందు మూలంగా నాకు సగం ఆనందం మాత్రమే దక్కేది.

ఆఫీసులో రేఖ.. అవయవాలన్నీ కనిపించేలా చీర కట్టుకుని నాటి నాటికీ, మాటమాటకూ తగులుతూ..త్రుళ్లుతూ.. వుంటుంది. ఆమె కూడా వివాహితే. అయినా ఆమె ఒంటినిండా శృంగారపు సెగలే. కళ్లనిండా కోరికే. ఆమె పెదాలు ఎప్పుడూ రసాలూరుతూ పైట ఒక్కక్షణం ఒంటిపై నిలవక...మాటల్లో ఎప్పుడూ ద్వందార్థాలే. ఆమెకున్న కోరికల్లో వెయ్యోవంతు నా భార్యకుంటే ఎంత బావుంటుంది అనుకునే వాణ్ని.

## అవంటే ఇష్టం

"ఎప్పుడూ సినిమాల గురించే మాట్లాడతారేమిటి? జీవితంలో మాట్లాడాల్సినవి ఇంకేమీ లేవా?" అంటోంది సమీరారెడ్డి. సెక్సీబాంబ్‌గా మారుతున్న ఈ భామకు సినిమాల కంటే సాఫ్ట్ మ్యూజిక్, బీచ్‌ల వెంట తిరగడం, హాయిగా నిద్రపోవడం అంటే ఎంతో ఇష్టంట. అన్నట్టు సమీరాకి ప్రేమంటే ఏంటో తెలియదట. ప్రేమ పేరుతో మోసం చేసేవారిని అసహ్యించుకుంటానని చెప్పే సమీరాకి చెప్పుకోదగ్గ సినిమా లేవీ చేతిలో లేవు.



మొక్కుబడిగా పూర్తి చేసుకునే శృంగారమంటే నాకు ఆసక్తి వుండేది కాదు. ఆమె కూడా పూర్తిగా సహకరిస్తూ ఒకరికోసం ఒకరు తపన పడే విధంగా ఒకరినొకరు ఆర్తిగా అల్లుకుపోయే క్షణం రావాలంటే ఏం చెయ్యాలి? అని ఆలోచిస్తుంటే..హఠాత్తుగా నాకొక ఆలోచన స్ఫురించింది. వెంటనే దాన్ని అమలుపరిచాను.

ఫలితంగా మర్నాడు నేను ఇంటికి వెళ్లేసరికి హారతి టీవీ చూస్తోంది. నేను డ్రస్ మార్చుకుని సి.డి.ప్లేయర్ ఆన్ చేసి నేను బయటినుండి తీసికొని వచ్చిన సి.డి.ని దాంట్లో ఉంచాను. సి.డి.ప్లేయర్ ఆన్ అయింది.

నేనామె పక్కకు చేరి- ''ఇంగ్లీషు సినిమా..బావుంటుంది..ఇద్దరం చూద్దాం'' అన్నాను. ఆమె ఏం మాట్లాడకుండా సినిమానే చూస్తూంది.

సినిమాలో మనుషులు స్పష్టంగా కనిపించసాగారు.

''ఛీ! ఇదేం సినిమా? అసలు..ఇది సినిమా కాదు. యిలాంటివి చూడడానికీ, చూపించడానికీ సిగ్గులేదూ?'' అంటూ హారతి మంచం మీద నుండి లేవబోయింది. నేనామెను లేవనీయలేదు.

''ప్లీజ్..హారతీ! నాకోసం...ఈ ఒక్కసారికీ చూడు..మనం భార్యాభర్తలం. ఏదైనా చెయ్యొచ్చు. తప్పు లేదు'' అంటూ ఆమెను బలవంత పెట్టాను.

చేసేదేమీ లేక..ఆమె నా పక్కనే కూర్చుని చూస్తోంది అయిష్టంగా.

కొద్దిసేపటికి- ఆ సినిమాలో వారు జరుపుకుంటున్న వివిధ భంగిమల శృంగారాన్ని చూస్తున్న ఆమె కళ్లు పెద్దవయ్యాయి.

ఆమెలో ఏదో మార్పు. స్పష్టంగా తెలుస్తోంది. ఆ దృశ్యాలు ఆమెలో ఏం మార్పు తెచ్చాయో తెలీదుగానీ..ఆమె మాత్రం కొద్దిసేపట్లో ఉద్రేకంతో ఊగిపోయింది. నా వేపు చూస్తూ, నన్ను ఆహ్వానించింది కౌగిట్లోకి. పొంగిపోయాను. నా కల ఫలించినందుకు. నేనూహించింది జరుగుతున్నందుకు క్షణం సంకోచించకుండా నేనామె కౌగిట్లోకి చేరిపోయాను. అంతే! ఆమె పట్టుకు విలవిలలాడిపోయాను. అంత బలంగా వుందామె బాహుబంధం. ఊపిరాడలేదు నాకు. విడిపించుకోవడానికి చూశాను. ఆమె వదల లేదు. మరింత గట్టిగా..ఒడిసి పట్టుకుంది. ఆమె మహోద్రేకంతో ఊగిపోతూ...విజృంభిస్తోంది. నేనామె ధాటికి తట్టుకోలేకపోయాను. టీవీలోని దృశ్యాలు మా పడకమీదే సాక్షాత్కరించినా ఆమె ప్రవాహానికి తట్టుకోలేక ఎలాగో బయటపడ్డాను. అప్పటినుండీ ఆమెలో చెప్పలేని మార్పు వచ్చింది. ఆ బ్లూఫిల్మ్ చూసిన దగ్గరనుండీ ఆమెలో నమ్మలేని మార్పు వచ్చేసింది. ఇక రోజూ నాకు స్వర్గం బదులు నరకం కనబడుతోంది. నేను కోరుకున్న

దొకటి..జరిగింది మరొకటి. ఆమె ధాటిని తట్టుకోవడం నా తరం కావటం లేదు. అందుకే నీ దగ్గరకు వచ్చాను.''

''ఆశ్చర్యంగా వుంది శ్రీధర్. ఆ బ్లూ ఫిల్మ్ ఆమెలో అంతటి మార్పు తెచ్చిందంటే నమ్మశక్యంగా లేదు.

కానీ దాని ప్రభావం మాత్రం ఆమెపై పడిందని మాత్రం చెప్పగలను.

అయితే దానికి కారణం ఏమిటో నేను కనుక్కుంటాను.

వీలైనంత త్వరలో ఒకసారి హారతిని క్లినిక్‌కు తీసుకురా..మాట్లాడతాను'' అన్నాడు.

''రేపే తీసుకొస్తాను.''

★ ★ ★

సైకియాట్రిస్టు ప్రశాంత్ నర్సింగ్ హోమ్‌లో- టేబిల్‌పైన హిప్నాటిక్ ట్రాన్సులో ఉందామె.

''నీ పేరు?''

''హారతి..''

''ఎక్కడ పుట్టావు?''

''భువనేశ్వర్‌లో..కోణార్క్ దేవాలయం పక్కన ఒక చిన్న ఇంట్లో''

''మీ తండ్రిగారు..?''

''అదే గుడిలో పూజారి''

''నీ బాల్యం ఎక్కువగా ఎక్కడ గడిచింది?''

''దేవాలయ ప్రాంగణంలో..మా తండ్రిగారి విధి నిర్వహణలో ఆయనతోపాటే వుంటూ ఆయనకు సహాయపడేదాన్ని.''

''నీ చదువు ఎక్కడ సాగింది? అదే..ఏ స్కూల్లో?''

''స్కూల్లో కాదు''

''మరి?''

''నా ప్రాథమిక విద్యంతా నా తండ్రి దగ్గరే అభ్యసించాను. ఇంట్లో నేనే చిన్న దాన్ని. నేనంటే ఆయనకు ప్రాణం. భక్తులంతా వెళ్లిపోయాక విరామ సమయాల్లో నాకు తెలుగు, సంస్కృతమూ, దైవ స్తోత్రాలూ, పురాణాలూ నేర్పేవారాయన.''

''ఎక్కడ?''

''దేవాలయంలోనే..''

''నీకు స్నేహితులెవరైనా వున్నారా?''

''లేరు''

''మరి? మిగిలిన సమయాన్ని ఎలా గడిపేదానివి?''

''దేవాలయంలోనే''

''అంటే ఎలా?''

''గుడి చుట్టూ ప్రదక్షిణలు చెయ్యడం..భక్తులను తిలకించడం..వారెళ్లిపోయాక అక్కడి శిల్ప సౌందర్యం చూసి ఆనందపడేదాన్ని. ముఖ్యంగా గుడిపై..గోపురంపై ఉండే బొమ్మలు..''

''ఏమిటా బొమ్మలు?''

''శృంగార భంగిమలతో కూడిన బొమ్మలు. ఆ బొమ్మల్ని చూస్తూ మైమరచిపోయేదాన్ని. అవి నన్ను అమితంగా ఆకర్షించేవి. గంటల తరబడి ఆ బొమ్మల్ని చూస్తూ ఆలోచనలతో గడిపేదాన్ని..''

''ఏమిటా ఆలోచనలు?''

''దేవాలయంపై ఇలాంటి బూతు బొమ్మల్ని చెక్కారంటే..శృంగారమనేది అత్యంత ప్రాముఖ్యత కలిగిన విషయమై వుంటుందని, మనిషి జీవితంలో అది ముఖ్యమైన భాగమనీ అనుకునేదాన్ని..''

''ఆ తర్వాత?''

''ఆ భంగిమలను రోజూ చూస్తూండటం వలన, గంటల తరబడి పరిశీలించడం వలన అవి నా మనసులో బలంగా ముద్రింపబడిపోయాయి''

''తర్వాతేం జరిగింది?''

''కొన్నాళ్లకు నేను రజస్వలనయ్యాను. క్రమంగా గుడికి రావడం తగ్గిపోయింది. చదువుకోసం ప్రక్క ఊరికి వెళ్లడం..సాయంత్రం బాగా పొద్దుపోయాక ఇంటికి రావడం..దేవాలయంతో నా అనుబంధం క్రమంగా దూరమైంది.''

''ఇంకా..''

''కొన్నాళ్లకు నాకు వివాహమై ఆ ప్రాంతాల్ని వదిలి ఇక్కడికి వచ్చేయడం జరిగింది.''

''ఆ బొమ్మలేవీ అప్పుడు గుర్తులేవా''

''లేవు..''

''మరెప్పుడు గుర్తొచ్చాయి.''

''ఆరోజు..ఆయన ఒక సి.డీ. తీసికొని వచ్చి ప్లే చేశారు. అందులోని స్త్రీ, పురుషులు అచ్చంగా గుడి మీద బొమ్మల్లాగే వివిధ భంగిమల్లో శృంగార క్రీడలు జరుపుకోవడం చూసి నాకు మళ్లీ ఆ బొమ్మలు గుర్తొచ్చాయి..''

డాక్టర్ ప్రశాంత్ ఆమెను హిప్నాటిక్ ట్రాన్సు నుంచి బయటకు తీసుకొచ్చే ముందర కొన్ని సజెషన్సు ఇచ్చాడామెకు..ట్రీట్‌మెంట్‌లో భాగంగా..ఫలితంగా ఆమెకు ఆ బొమ్మల ద్వారా కలిగిన ఉద్రేకం తీవ్రస్థాయిలో ఉండక నార్మల్ రేంజ్‌లో ఉంటుంది.

''అదీ శ్రీధర్ అసలు విషయం. చిన్నప్పుడు ఆమె కొన్నేళ్లపాటు రోజూ గంటల తరబడి ఆ బొమ్మల్ని చూడటం వలన అవి ఆమె మనసులో ముద్రించుకుపోయాయి. అంతర్లీనంగా వున్న ఆ ఆలోచనలు ఆ రోజు బ్లూ ఫిల్మ్ చూడటం ద్వారా ఒక్కసారిగా మేల్కొని పురివిప్పుకుని విజృంభించాయి. అందువల్లనే ఆమె అలా ప్రవర్తించింది.

అంతేగానీ మరే విధమైన మానసిక అనారోగ్యమూ ఆమెకు లేదు. ఇప్పుడు నేనిచ్చిన సజెషన్స్ వలన ఆమె మామూలు మనిషై పోతుంది. ఫ్రిజిడిటీ కూడా తగ్గి శృంగారంలో నీకు చక్కగా సహకరిస్తుంది. నాదీ హామీ..గుడ్‌లక్..శ్రీధర్!'' అంటూ మిత్రునితో కరచాలనం చేశాడు డాక్టర్ ప్రశాంత్.

''థాంక్స్ ప్రశాంత్..థాంక్స్ ఎ లాట్!''

☆



## ఆనందం కోసమే...

**ఆభరణాలంటే అతివలకి ఆరోప్రాణం. ఎక్కడ ఎగ్జిబిషన్ జరిగినా తారలు అక్కడ ప్రత్యక్షమవుతారు. అందాల తార అమీషాపటేల్‌కి డైమండ్స్ అంటే ఎంతో ఇష్టంట. దసరా వచ్చినా, దీపావళి వచ్చినా నేను ఎక్కువ టైం షాపింగ్‌లకి కేటాయిస్తాను. నాకు నచ్చిన డైమండ్స్, డ్రెస్సులు కొనుక్కుంటాను. మనం సంపాదించేది మన ఆనందం కోసమే కదా' అని చెబుతోంది అమీషా.**